



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శనివారం 30 ఆగష్టు 2025


## అకాడమీలు తరలిపాయో..

# సమస్యలతో సహవాసం

**సంగారెడ్డి, ఆగస్టు 29:మేజర్ న్యూస్.**

ఒకప్పుడు క్రీడాకారుల కిలకిలారావాలతో మారుమ్రోగిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మైదానం ఇప్పుడు నిశ్శబ్దంగా మారిపోయింది. ఎప్పుడో ఆరు అకాడమీలు కార్యకలాపాలు సాగించిన ఈ మైదానం, కోచింగ్ సదుపాయాల లేమితో ఒక్కొక్కటిగా ఖాళీ అయిపోయింది. కోచులు లేకపోవడంతో శిక్షణ నిలిచిపోయింది. ఇప్పుడు క్రీడాకారులు సమస్యల మధ్యే సాధన కొనసాగిస్తున్నారు.క్రీడల పట్ల ఉత్సాహం ఉన్నా, మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇండోర్ మైదానం నిర్మాణానికి ప్రభుత్వం గతంలోనే ?2.5 కోట్లు మంజూరు చేసింది. అయితే, ఆ నిధులు ఖర్చయినా నిర్మాణం పునాదులకే పరిమితమైంది. భవనం గోడలు లేవు, పైకప్పు లేదు. క్రీడాకారులు కలలుగన్న ఇండోర్ మైదానం ఇప్పటికీ కలగానే మిగిలిపోయింది.అలాగే, మైదానంలో రన్నింగ్ ట్రాక్స్ ఏర్పాటుకూ క్రీడాకారులు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేశారు. కానీ ఇప్పటికీ ప్రతిస్పందన లేదు.స్థానిక క్రీడాకారులు చెబుతున్నారు:

"మా దగ్గర ప్రతిభ ఉంది. కాని సదుపాయాలు లేవు. సరైన కోచింగ్, మైదానం ఉంటే జాతీయ, అంతర్జాతీయ స్థాయికి వెళ్ళే సామర్థ్యం ఉంది. కానీ సమస్యల మధ్యే సాధన చేయాల్సి వస్తోంది" అని బాధ వ్యక్తం చేస్తున్నారు.అకాడమీలు తరలిపోవడంతో క్రీడాకారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. అధికారులు శ్రద్ధ చూపితేనే ఈ మైదానం మళ్లీ పూర్వ వైభవం దక్కే అవకాశం ఉందని క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




## నిరంతర వరద సహాయక చర్యల్లో

# అధికార యంత్రాంగం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

హవేలీ ఘన్పూర్ మండలంలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్. శుక్రవారం హవెలి ఘనపూర్ మండలంలో పర్యటించారు. పోచమ్మరాల్ సమీపంలో జాతీయ రహదారిపై కొట్టుకుపోయిన బ్రిడ్జిను,అర్మీ బృందం చేపట్టిన చర్యలు పరిశీలించారు. మంజీరా పరివాహక గ్రామం సర్ధనలో పర్యటించారు. బూర్గుపల్లిలో రోడ్డు కొట్టుకుపోగా తాత్కాలిక చర్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...విపత్తుల కాలంలో ప్రజలకు అండగా జిల్లా యంత్రాంగం రక్షణగా ఉంటుందని. ప్రభుత్వం సహాయక చర్యలు ముమ్మరం చేసిందని, ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ సింధు రేణుక, డిఎస్పీ ప్రసన్న కుమార్, సిఐ రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.




## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

### జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య



**సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి....**

సంగారెడ్డి జిల్లాలో నిర్వహించబోయే గ్రామ పంచాయతీల రెండవ విడత సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు .ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ -గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి ఓటు విలువైనదని పేర్కొంటూ , ఓటరు జాబితాలు సక్రమంగా సిద్ధం కావడం అత్యంత ముఖ్యమని

మిగతా 2 లో..

## అన్ని రంగాలలో ఆడపిల్లలను ప్రోత్సహించాలి

**సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి.....**

### విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సులనే ఎంచుకోవాలి- పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు



సంగారెడ్డి అంబేద్కర్ గ్రౌండ్‌లో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జిల్లా క్రీడాభిమానులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ క్రీడా దినోత్సవాన్ని జెండా ఊపి, హాకీ పోటీలను ప్రారంభించారు.జాతీయ హాకీ క్రీడాకారుడు మేజర్

మిగతా 2 లో..

## అక్రమ నిర్మాణాలు కూల్చివేతలు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని మునిదేవునిపల్లి,

మిగతా 2 లో..

# గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

(మొదటి పేజీ తరువాయి..)

అభ్యంతరాన్ని నిష్పాక్షికంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించుటకు చర్యలు తీసుకొనబడతాయని పేర్కొన్నారు . గ్రామ పంచాయతీల రెండవ విడత ఎన్నికలు విజయవంతంగా, శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించుటకు జిల్లా యంత్రాగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా జరిగే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకరించాలని అన్నారు .ముఖ్యంగా పత్రికా ప్రకటన తేదీ :29-08-2025.సంగారెడ్డి జిల్లా. సంగారెడ్డి జిల్లాలో నిర్వహించబోయే గ్రామ పంచాయతీల రెండవ విడత సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య , అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు .ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ - గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి ఓటు విలువైనదని పేర్కొంటూ , ఓటరు జాబితాలు సక్రమంగా సిద్ధం కావడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ఓటరు జాబితాలపై వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని నిష్పాక్షికంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించుటకు చర్యలు తీసుకొనబడతాయని పేర్కొన్నారు . గ్రామ పంచాయతీల రెండవ విడత ఎన్నికలు విజయవంతంగా, శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించుటకు జిల్లా యంత్రాగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా జరిగే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకరించాలని అన్నారు .ముఖ్యంగా అంశాలపై సమగ్రంగా చర్చించారు . ఒక కుటుంబంలోని అన్ని ఓట్లు ఒకే వార్డులో పొందుపరచే విధముగా సూచనలు జారీ చేశారు . ప్రచురితమైన ఓటరు జాబితాలలో ఎటువంటి లోపాలు, పొరపాట్లు, అభ్యంతరాలు ఉన్నచో సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు తేది 28.08.2025 నుండి 30.08.2025 వరకు తెలియజేయవలసినదిగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.మండల స్థాయిలో సమస్య పరిష్కారం కానిచో జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం, సంగారెడ్డి కి అప్పీలు చేయవచ్చును.ఆ అప్పీలు 31.08.2025 న విచారణకు తీసుకొని తుది నిర్ణయం ప్రకటించబడిందని తెలిపారు . ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పాషా. బి .ఆర్. ఎస్. తారా సింగ్ . బిజెపి. మాణిక్ రావు . సిపిఎం. అడివయ్యా . సిపిఐ. కృష్ణ. ఎంఐఎం. యాకూబ్ అలీ . టిడిపి. బదయ్య. బీఎస్పీ. డేవిడ్ పాల్గొన్నారు.అంశాలపై సమగ్రంగా చర్చించారు . ఒక కుటుంబంలోని అన్ని ఓట్లు ఒకే వార్డులో పొందుపరచే విధముగా సూచనలు జారీ చేశారు . ప్రచురితమైన ఓటరు జాబితాలలో ఎటువంటి లోపాలు, పొరపాట్లు, అభ్యంతరాలు ఉన్నచో సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు తేది 28.08.2025 నుండి 30.08.2025 వరకు తెలియజేయవలసినదిగా రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.మండల స్థాయిలో సమస్య పరిష్కారం కానిచో జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం, సంగారెడ్డి గారికి అప్పీలు చేయవచ్చును.ఆ అప్పీలు 31.08.2025 న విచారణకు తీసుకొని తుది నిర్ణయం ప్రకటించబడిందని తెలిపారు . ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పాషా. బి .ఆర్. ఎస్. తారా సింగ్ . బిజెపి. మాణిక్ రావు . సిపిఎం. అడివయ్యా . సిపిఐ. కృష్ణ. ఎంఐఎం. యాకూబ్ అలీ . టిడిపి. బదయ్య. బీఎస్పీ. డేవిడ్ పాల్గొన్నారు.

# వంద పడకల ఆసుపత్రిని ఆకస్మికంగా తనికి చేసిన.. జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్.

**దుబ్బాక మేజర్ న్యూస్**



దుబ్బాక పర్యటనలో భాగంగా సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ దుబ్బాక లో పర్యటించారు. దీనిలో భాగంగా వనమహోత్సవం చెట్లను పరిశీలించారు.100 పడకల ప్రభుత్వ హాస్పిటల్ ని తనిఖీ చేసి అటెండెన్స్ రిజిస్టర్ ను చెక్ చేసారు.హాస్పిటల్లో జరుగుతున్న వైద్యం గురించి ఆరా తీసి పలు సూచనలు తెలియజేసారు. దుబ్బాక పట్టణంలో 15వ వార్డు నందు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి జిల్లా నందు దుబ్బాక పట్టణం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వెనకబడి ఉందన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు తొందరగా కావడానికి పలు సూచనలు తెలియజేసినారు,దుబ్బాక రామసముద్రం కట్ట పక్కనగల నీరు ప్రవహించడం పరిశీలించారు. ఇందులో దుబ్బాక పట్టణ మున్సిపల్ కమిషనర్ కళ్యాణ రమేష్ కుమార్,దుబ్బాక ఎమ్మార్వో సంజీవ్ కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న నిజాంపేట రహదారి రాకపోకలు నిలిపివేత..

**దుబ్బాక మేజర్ న్యూస్:**



అక్బర్ పేట భూంపల్లి మండలంలోని కూడావెల్లి చిన్న వాగు ఉధృతంగా ప్రవహించడంతో చిన్న నిజాంపేట రహదారి రాకపోకలను అధికారులు కూడావెల్లి దేవస్థానం వద్ద తాత్కాలికంగా నిలిపివేశారు. వాగు పై ప్రవాహం పెరిగిపోవడంతో వాహనదారులు పాదచారులు ఎవరు రహదారిపై ప్రయాణించకుండా పోలీసులు హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కానిస్టేబుల్ మహేష్, నరసింహులుతో గస్తీ ఏర్పాటు చేశారు.ఖాజీపూర్ చెరువుకు ప్రవాహం పెరగడంతో రోడ్డుపైకి పెద్ద ఎత్తున వరద రావడంతో అక్కడ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలను రాకపోకలపై నియంత్రణలో ఉంచుతున్నారు. ఎవరూ ఆ ప్రాంతంలో ప్రయాణించవద్దని హెచ్చరించారు.భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలగకుండా అధికారులు తీసుకుంటున్న జాగ్రత్తలను ఆయన అభినందించారు. నిన్న సాయంత్రం నుండి పొలం పనుల వద్దకు వెళ్లిన ముగ్గురు రైతులను కాపాడిన ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బందిని,పోలీస్ శాఖ వారిని రెవెన్యూ శాఖ వారికి అధికార యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. వర్షాలు విపరీతంగా కురుస్తుండడం వలన రామాయంపేట రహదారి గండ్లు పడడం జరిగిందని అక్కడికి వెళ్లే ప్రయాణికులు ప్రయాణాలు మానుకోవాలని కూడావెల్లి పెద్దవాగు చిన్నవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని అలాగే చెరువులు నిండుకుండ లాగా ఉన్నాయని అవసరమైతే తప్ప బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు ఎదురైనా జిల్లా అధికార యంత్రాంగానికి, పోలీస్ శాఖ రెవెన్యూ శాఖకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అన్ని రంగాలలో ఆడపిల్లలను ప్రోత్సహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

సందర్భంగా నిర్వహించిన ఈ క్రీడా వేడుకలకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై హాకీ క్రీడలను ప్రారంభించారు.

ఈ సందర్భముగా పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు మాట్లాడుతూ- అన్ని రంగాలలో ఆడపిల్లలను ప్రోత్సహించాలి. విద్యార్థులకు పుస్తకాలతో పాటు క్రీడలు కూడా సమానంగా అవసరం అని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆలోచన విధానంలో మార్పు రావాలని, విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సులు, రంగాలు ఎంచుకునే స్వేచ్ఛ కల్పించాలని సూచించారు. సౌండ్ మైండ్,ఇన్ సౌండ్ బాడీ అని ప్రాచీన తత్వవేత్తలు చెప్పిన వాక్యం ప్రాముఖ్యతను వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను వారి ప్రతిభ ప్రకారం సరైన రంగాలలో రాణించేలా దారి చూపాలని పిలుపునిచ్చారు. అలాగే ఆయన నికిత్ జారిన్, పూర్ణ వంటి విజయవంతమైన క్రీడాకారులను ప్రస్తావిస్తూ, వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పెద్ద హోదాలో ఉన్న చాలా మంది ప్రభుత్వ పాఠశాలల నుండే చదివారని గుర్తుచేశారు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచనల మేరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అత్యుత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దడానికి కృషి చేస్తోంది అని వివరించారు.ఈ సందర్భంగా ఆయన ఫుట్‌బాల్, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ వంటి ఐదు క్రీడలను జిల్లాలో మరింత అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 21వ తేదీ నుండి టీంల రిజిస్ట్రేషన్ ప్రారంభం కానుందని తెలిపారు. రాబోయే డిసెంబర్ 25వ తేదీ (అటల్ బిహారీ వాజ్పేయి జయంతి) నాటికి జాతీయ స్థాయి క్రీడల ఎంపిక ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు.జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ- నేషనల్ స్పోర్ట్స్ డే ఉద్దేశం ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలను ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు . క్రమశిక్షణ, మానసిక ఎదుగుదల, స్పోర్ట్స్ స్పిరిట్ అభివృద్ధికి, క్రీడలు బలమైన పునాది వేస్తాయని వివరించారు.క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. సానుకూల దృక్పథం విద్యా విజయానికి మూలాధారమని వివరించారు. అభ్యాసం, ఉద్యోగం, క్రీడలు %-% అన్ని రంగాల్లో ఆడపిల్లలు సమాన అవకాశాలు పొందాలి అని పిలుపునిచ్చారు. కేల్ ఇండియా కార్యక్రమం లో భాగంగా సంగారెడ్డి స్టేడియం అభివృద్ధికి ఎంపీ గారి సహకారంతో దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలల్లో పీఈటీలు, హెచ్‌ఎంలు సమన్వయంతో క్రీడా సామగ్రిని సద్వినియోగం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ ,జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి ఖాసీం భేగ్ , ఒలింపిక్స్ అసోసియేషన్ సెక్రటరీ - చంద్రశేఖర్,బాక్సింగ్ అసిస్టెంట్- హనుమంత్ గౌడ్, వాలీబాల్ అసిస్టెంట్- కృష్ణ, మచ్చేందర్, ఖో-ఖో-హరికృష్ణ, హాకీ -రాహుల్, సాయి కుమార్, టేక్వాండో-వాసు, కరాటే-వాసు, టీజీ పేట-సుభాష్, పేట టీఎస్- గౌసుద్దీన్, రగ్బీ-కిష్టయ్య, ఉపాధ్యాయులు, పి ఈ టి లు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# అక్రమ నిర్మాణాలు కూల్చివేతలు

మల్కాపూర్ తో పాటు పలు గ్రామాల్లో రెవెన్యూ శివార్లలో వెలసిన అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం పడింది.

సూర్య దినపత్రిక వరుసగా అక్రమ నిర్మాణాలపై కథనాలను ప్రచురించడంతో అధికారులు కదిలి చర్యలకు దిగారు. జిల్లా పంచాయతీ అధికారుల పర్యవేక్షణలో డీఎల్పీఓ అనిత, ఎం పీ ఓ శ్రీనివాస్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమ నిర్మాణాలను కూల్చివేయించారు.

ప్రజల నుంచి స్పందన

అక్రమాలను అరికట్టడంలో అధికారులు చూపిన కఠిన వైఖరిని ప్రజలు స్వాగతించారు.

“సూర్య పత్రిక నిజాలను వెలికి తీసి ప్రజా సమస్యలను చాటి చెబుతోంది. అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపడం అర్హించదగ్గ చర్య” అని ప్రజలు అభిప్రాయపడ్డారు.




సూర్యకు కృతజ్ఞతలు

అక్రమ నిర్మాణాలపై వరుసగా కథనాలు ప్రచురించిన సూర్య దినపత్రికకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

“సమాజ ప్రయోజనాల కోసం సూర్య పోరాడుతోంది. మా గొంతుకగా నిలుస్తోంది” అంటూ గ్రామస్తులు సూర్య పత్రికను కొనియాడారు.

# జోగిపేట ఆర్డిఓ భవనానికి 5.75 కోట్లు మంజూరు

## హర్షం వ్యక్తం చేసిన నాయకులు

**ఆందోల్ మేజర్ న్యూస్:**

జోగిపేట రెవెన్యూ డివిజన్ భవన నిర్మాణానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చోరవతో రూ.5.75 కోట్లు మంజూరు అయ్యాయి. ఆర్డి ఓ కార్యాలయానికి సొంత భవనం లేకపోవడంతో అధికారులు ఇబ్బందులు పడుతూనే అధికారులు తమ విధులను నిర్వర్తిస్తున్నారు. ఆందో ల్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి ఆర్డిఓ కార్యాలయం భవన నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని అధికారులు విన్నవించారు. స్పందించిన ఆయన ఆర్ డిఓ కార్యాలయ భవనంతో పాటు రెవెన్యూ డివిజన్ అధికారి వసతి భవనాన్ని అన్ని హంగులతో నిర్మించేందుకు అవసరమైన నిధుల ప్రతిపాదనలు పంపించాలని సంబంధించిన శాఖ అధికారులకు ఆదేశించారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయం తో పాటు ఆర్ డివో అధికారి వసతి భవనాన్ని నిర్మించేందుకు ఆందోల్ శివారులోని 1141 సర్వే నంబర్ లోని అనువైన ప్రభుత్వ స్థలాన్నీ అధికారులు ఎంపిక చేశారు. ఆధునిక హంగులతో మౌలిక సదుపాయాలతో భవనాలను నిర్మించేందుకు గాను ప్రభుత్వం రూ.5.75 కోట్లను మంజూరు చేసింది. నిధుల మంజూరు కు సంబంధించి ఉత్తర్వులను కూడా విడుదల చేసింది.

-అధికారులు, నాయకుల హర్షం:

అందోల్-జోగిపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి నూతన భవనాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల అధికారులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా సొంత భవనం లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడ్డామని అధికారులు అన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక దృష్టి సారించడం వల్లనే నిధులు మంజూరయ్యాయని, నిధులు మంజూరు చేసినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ కు స్థానిక రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఎస్.జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు ఏ.చిట్టిబాబు, సురేందర్ గౌడ్, రంగా సురేష్, రేఖ ప్రవీణ్, డి.శంకర్,నాని నాగరాజ్, దుర్గేష్, చందర్, సత్యం, మల్లయ్య, డేవిడ్, హరికృష్ణ గౌడ్, మాజీ ఎంపీ టీసీ డీజీ. వెంకటేశం, ప్రదీప్ గౌడ్ తో పాటు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి దామోదర్ హయాంలోనే ఆందో ల్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని వారన్నారు.

# మల్కాపూర్ పెద్ద చెరువు కట్ట పరిశీలించిన ఆర్డీవో, అధికారులు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ పెద్ద చెరువు కట్టను శుక్రవారం ఆర్డీవో రవీందర్ రెడ్డి, డీఎస్పీ సత్తయ్య, తహసీల్దార్ అశోక్, ఇరిగేషన్ డీఈతో పాటు వివిధ శాఖల అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎడతెరిపిలేని వర్షాల కారణంగా చెరువులు, కుంటలు, వాగులు పూర్తిగా నిండిపోయి నీటి ప్రవాహం అధికమైందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన గ్రామ ప్రజలకు సూచించారు. అనంతరం వినాయక నిమజ్జనానికి సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీ ఐ సుమన్. ఆర్ఐ రాజు. ఎ స్సై సోమేశ్వరి పంచాయతీ కార్యదర్శి రఘువీర్ గౌడ్ .ఇరిగేషన్. పంచాయతీ. రెవెన్యూ. పోలీస్. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఈశ్వర మార్కండేయ పాలక మండల చైర్మన్ గా వెంకన్న ప్రమాణ స్వీకారోత్సవం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని ఈశ్వర మార్కండేయ మందిర పాలక మండల చైర్మన్ గా వెంకన్న ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పాలకమండలి కార్యకలాపాల ద్వారా దేవాలయ అభివృద్ధి, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని తెలిపారు. కొత్త చైర్మన్ వెంకన్నకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన వెంకన్న మాట్లాడుతూ భక్తుల సహకారంతో దేవాలయాన్ని అభివృద్ధి చేసి, పారదర్శకతతో పాలన నడిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు సిద్దన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, దేవదాయ శాఖ ఈవో రామారావు, నాయకులు పులిమామిడి రాజు, %ఖూూ% శేఖర్,చిరు, పిల్లోడి విశ్వనాథం , బిట్ల ప్రేమ్, పట్లూరి నాగరాజుగౌడ్, శంకర్ గౌడ్,సుధాకర్ గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బలరామ జన్మోత్సవం వేడుకలు.

**సంగారెడ్డి, ఆగస్టు 29:మేజర్ న్యూస్.**



భగవాన్ శ్రీ బలరామ జన్మోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డిలో శుక్రవారం భారతీయ మజ్దూర్ కిసాన్ సంఘ్ జిల్లా కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. శ్రీ బలరాముడి చిత్రపటానికి పూలమాలతో అలంకరణ చేసి, జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సంఘానికి విశేష సేవలందించిన నలుగురు సీనియర్ కార్యకర్తలను ఘనంగా సన్మానించారు.జిల్లా నలుమూలల నుండి సుమారు 60 మంది రైతులు ఈ వేడుకలో పాల్గొని బలరాముడి భక్తి గీతాలను ఆలపించారు.ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

# సంగారెడ్డి జిల్లాలో 5,370 పోలింగ్ కేంద్రాలు

**సంగారెడ్డి, ఆగస్టు 29:మేజర్ న్యూస్.**

జిల్లాలోని 613 గ్రామపంచాయతీలకు గాను 5,370 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా శుక్రవారం తెలిపారు.జిల్లాలో మొత్తం 7,44,297 మంది ఓటర్లు ఉన్నారని ఆయన వివరించారు. ఓటరు జాబితాపై అభ్యంతరాలను ఈ నెల 30వ తేదీ వరకు స్వీకరిస్తామని, 31వ తేదీన వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. తుది ఓటరు జాబితాను సెప్టెంబర్ 2న ప్రకటిస్తామని సాయిబాబా స్పష్టం చేశారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయం వట్పల్లి.

**వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండల కేంద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తేదీ 30 ,8 ,25 ,సమయం 11 గంటలకు ఓటర్ జాబితా సవరణ గురించి ఎంపీడీవో అంజయ్య సమావేశం ఏర్పాటు చేసినారు. ఇట్టి సమావేశానికి మండలంలోని 22 గ్రామపంచాయతీల వివిధ పార్టీల అధ్యక్షులందరూ పాల్గొని , ఓటరు జాబితాలో ఏవైనా మార్పులు, చేర్పులకు సంబంధించిన విషయాలను తెలియపరచాలని, సలహాలు ఇవ్వాలని, ఎంపీఓ ఖాజా నసిరుద్దీన్కోరుచున్నారు. అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు పాల్గొనగలరని మనవి చేయుచున్నారు.

# శిథిలావస్థకు చేరిన ప్రహరీ గోడలు

**జిన్నారం మేజర్ న్యూస్:**




బొల్లారం పారిశ్రామిక వాడలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పలు పరిశ్రమల ప్రహరీ గోడలు శిథిలావస్థకు చేరిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశ్రామిక వాడకు వెళ్లే దారి పక్కనే గల ప్రహరీ కూడా ఏ సమయంలో కులుతుందోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం సంచరించే కార్మికులు ఆ దారి గుండా ప్రయాణించాలంటే భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కూలడానికి సిద్ధంగా ఉన్న ప్రహారీ గోడను మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించి తగు విధంగా చర్యలు తీసుకోవాలని పారిశ్రామిక ప్రజలు కోరుతున్నారు.

# అక్రమంగా మొరం తరలిస్తున్న వాహనాలను పట్టుకున్న వట్టిపల్లి పోలీసులు.

**వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలో అక్రమంగా ఎలాంటి పర్మిషన్ లేకుండా మొరము తరలిస్తున్న టీఎస్ 15 యు సి 0017 ట్రాక్టర్, ఏపీ12వి8577టిప్పర్ ,టీఎస్ 35ఏ 91 06 నంబర్లు గల వాహనాలను వట్పల్లి పోలీసులు 26/ 8 /25 నాడు పట్టుకున్నారు. డ్రైవర్లు, ఓనర్ పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు వట్టిపల్లి ఎస్సై లవ కుమార్ తెలియజేసినారు.

# భారీ వర్షం కారణంగా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్న పోలీసులు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

తుఫాను ప్రభావంతో మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో రాయికోడ్ మండలంలోని కుస్నూర్, యూసుఫ్ పూర్ మరియు ఇటికే పల్లి తదితర గ్రామాల్లో వంతెనలపై నుండి వరద ఉధృతితో వాగులు పొంగిపొర్లుతున్నాయి, అయితే రాయికోడ్ మండలం ఎస్సై చైతన్య కిరణ్ సిబ్బంది తో పగలు,రాత్రి అని చూడకుండా ప్రజల శ్రేయస్సు కోరి వెంటనే ఆయా ప్రదేశాలకు వెళ్లి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలియజేసి సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ఆ ధరణి మూసివేస్తున్నట్లు తెలియజేశారు,వాహనదారులు, ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లాలని సూచించారు,అలాగే ఎస్సై చైతన్య కిరణ్ సిబ్బంది కుస్నూర్ గ్రామ మాజీ సర్పంచ్ సతీష్ కుమార్ మరియు అందోల్ నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షుడు నాగభూషణం కురుమ కలిసి ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తుండడంతో పరిష్కరిస్తుండడంతో మండల ప్రజలు వారిని అభినందిస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి హామీ

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కొండాపూర్ మండల పరిధిలోని మన్ సాన్ పల్లి గ్రామాన్ని అదనపు కలెక్టర్ (పంచాయతీ )చంద్రశేఖర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, లబ్ధిదారుల సమస్యలను ఆరా తీశారు.అదేవిధంగా మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను పరిశీలించి, గ్రామానికి తాగునీరు సమయానికి అందేలా తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలతో మాట్లాడి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరం పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా చూస్తామని ఆయన స్పష్టం చేశారు.ం

## మాధవాని కుంటలో గణేష్ నిమజ్జనలు

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపల్ పరిధిలోని మాధవాని కుంటలో శుక్రవారం గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించారు. పలు కాలనీలో మూడు రోజులపాటు ఘనమైన పూజలు అందుకున్న గణనాథుడిని ఉత్సవ నిర్వాహకులు మాధవానికుంటలో నిమజ్జనం చేశారు. నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పూర్తి చేశారు. విగ్రహాలను మున్సిపల్ కార్మికులు దగ్గరుండి కుంటలో నిమజ్జనం చేశారు. దీంతో కుంట పరిసరాల చుట్టూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు స్వచ్ఛత కార్యక్రమాలు చేశారు.ం

## దేశభాషలందు తెలుగు లెస్స క్రీడలతోనే దేహదారుఢ్యం

**సంగారెడ్డి, ఆగస్టు 29 మేజర్ న్యూస్.**

తెలుగు భాషను గౌరవించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని, క్రీడలు ఆరోగ్యానికి మూలమని స్పష్టంచేసే విధంగా తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవంను సంగారెడ్డి శాంతినగర్‌లోని సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్లో గురువారం ఘనంగా నిర్వహించారు.గిడుగు వెంకటరామమూర్తి, మేజర్ ధ్యాన్ చంద్ జయంతులను పురస్కరించుకొని ఈ రెండు దినోత్సవాలను ఒకే వేదికపై జరపడం విశేషం.కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ ఈ. విజయ్ కుమార్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ప్రధానోపాధ్యాయురాలు ఈ. అరుణారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ ఈ. జయ బాల రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్ లక్కిశెట్టిలు జ్యోతిప్రజ్వలన చేసి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ప్రారంభించారు.తెలుగు భాషా గొప్పతనాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు వివరిస్తూ, సాంస్కృతిక కార్యక్రమాలతో భాష మాధుర్యాన్ని ప్రతిబింబించారు. విద్యార్థులు నృత్యాల రూపంలో భాషా ప్రాధాన్యతను ఆకట్టుకునేలా ప్రదర్శించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ "ప్రతి ఒక్కరూ అన్ని సందర్భాల్లోనూ నిబ్బరంగా, ధైర్యంగా ముందుకు సాగాలి. అదరకూ చెదరకూ బెదరకూ అన్న ధైర్యం మనలో ఉండాలి" అని పిలుపునిచ్చారు.క్రీడా దినోత్సవం సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పలు ఆటల పోటీలు నిర్వహించగా, విజేతలకు యాజమాన్యం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం పాఠశాల అధినేత ఈ. సొలోమోన్ రెడ్డి ఆశీస్సులతో సాగగా, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కన్నులవిందుగా ఈ వేడుక ముగిసింది.

## ఆసానికుంటలో అక్రమ నిర్మాణాలపై విచారణ జరపాలి

**జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు పి.లక్ష్మారెడ్డి**

**అక్రమార్కులతో కుమ్మక్కైన మున్సిపల్ అధికారులు**



**జిన్నారం మేజర్ న్యూస్:**

ఆసానికుంటలో అక్రమ నిర్మాణాలకు మున్సిపల్ అధికారులు వత్తాసు పలకడమే కాకుండా దర్జాగా అనుమతులను కూడా ఇవ్వడంపై జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు పి.లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఆయన బొల్లారంలో మాట్లాడుతూ... మున్సిపల్ పరిధిలో అధికార యంత్రాంగం అక్రమార్కులకు కొమ్ము కాస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. గతంలో సర్వేనెంబర్లు 296/7/2/, 296/7/3లో అనుమతులకు విరుద్ధంగా షెడ్డు నిర్మించడంపై ఫిర్యాదులు చేయగా మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు పరిశీలించి అక్రమ నిర్మాణాలు జరిగాయని విచారణ జరిపి నిర్మాణాలను గతంలో రెండుసార్లు తొలగించినట్లు తెలిపారు. మళ్లీ ఇవేం పట్టనట్లుగా అప్పటి మున్సిపల్ కార్యాలయానికి చెందిన ఓ అధికారి స్వయంగా అక్రమార్కులకు కాపు కాస్తు నిర్మాణాలను చేసుకునేల సహకరించారని ఆరోపించారు. కాగా ఆసానికుంటలో అక్రమ నిర్మాణాల ఈ వ్యవహారంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. కాగా కొంతమంది మున్సిపల్ అధికారులు అక్రమార్కులతో కుమ్మక్కై ఒక్క రోజులోనే అనుమతులు పొంది అసెస్మెంట్ చేసుకొని దర్జాగా ఇంటి నెంబర్ ఇచ్చినట్లుగా ఆరోపించారు. అక్రమంగా అధికారులు చేతివాటాన్ని ప్రదర్శించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని వాపోయారు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు సరైన విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై చర్యలు ఆసానికుంటతో పాటు ప్రభుత్వ కోట్ల రూపాయల విలువైన భూములను కాపాడాలని కోరారు.



## రోడ్డు బాగు చేయించాలని ఎంపీకి వినతిపత్రం

**కొండాపూర్ మేజర్ న్యూస్**



సదాశివపేట నుండి అనంతసాగర్ వెళ్లే రోడ్డును బాగు చేయాలని కోరుతూ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను కొండాపూర్ బిజెపి నేతలు కలిశారు. ఈ సందర్భంగా బిజెపి మండల ఉపాధ్యక్షుడు వెంకటేశం, సైదాపూర్ ప్రశాంత్ ముదిరాజ్, రాధాకృష్ణ, రఘునందన్ గౌడ్, కిషోర్ గౌడ్ మండల నాయకులు మాట్లాడుతూ సదాశివపేట మున్సిపాలిటీ నుండి రేజింతల, అనంతసాగర్, వికారాబాద్ జిల్లా లోని టేకులపల్లి మీదుగా ప్రయాణిస్తున్న రోడ్డు గుంతలు, బురదమయంతో ఉంది. రోడ్డును వెంటనే బాగు చేసేలా చర్యలు తీసుకోగలరని వెంటనే స్పందించిన ఎంపీ రఘునందన్ రావు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి త్వరగా రోడ్డు సమస్యలు పరిష్కరించి ప్రజలకు మెరుగైన రవాణాను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

## వినాయక చవితి ఉత్సవాలు సామరస్యంగా జరుపుకోవాలని ఎస్సై చైతన్య కిరణ్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



బుధవారం నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాలను సామరస్యంగా పూర్వకంగా జరుపుకోవాలని రాయికోడ్ ఎస్సై చైతన్య కిరణ్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు, ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వినాయకుడిని ప్రతిష్ఠించే మండపంలో తాగు జాగ్రత్తలు తీసుకోవాలని,భారీ శబ్దం చేసే స్పీకర్లు, డిజే లకు అనుమతి లేనందున తక్కువ శబ్దం వచ్చేవి మైకులు,స్పీకర్లు రాత్రి 10గంటల వరకు మాత్రమే ఉపయోగించాలని,ఇతర మతస్థుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం,పాటలు పెట్టడం చేయకూడదని,ఎవరైనా తాము సూచించిన వాటిని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, అలాగే మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు

## హై మస్ట్ లైట్లు ఏర్పాటు

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపల్ కేంద్రంలో మరమ్మతులకు గురైన ఐమాస్టు లైట్లను మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య ఆదేశాల మేరకు మున్సిపల్ కార్మికులు తొలగించి కొత్తవి ఏర్పాటు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. వన మహోత్సవంలో మొక్కలు పంపిణీ చేసిన కమిషనర్ ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య ఆధ్వర్యంలో వావిలాల గ్రామంలోని ప్రజలకు విద్యార్థులకు వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్రజలు, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిన్నారం నూతన కమిషనర్ గా తిరుపతి బాధ్యతలు స్వీకరణ

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా తిరుపతి గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ కు పంచాయతీ కార్యదర్శి మాణిక్యం స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన కమిషనర్ మాట్లాడుతూ... ఇటీవలే నూతనంగా మున్సిపాలిటీగా ఏర్పాటైన జిన్నారం ను అందరి సహకారంతో ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమం పై సమావేశం

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎం లతో ఇన్చార్జి ఎంఈఓ కుమారస్వామి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... స్వచ్ఛ ఏవం స్వచ్ఛ విద్యాలయం అంశాలపై హెచ్ఎం లకు దిశా నిర్దేశం చేశారు. పాఠశాలలో తాగునీరు, టాయిలెట్లు, సబ్బుతో చేతులు కడుక్కోవడం, శానిటేషన్ పరిశుభ్రత అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. విద్యార్థులు పాఠశాలలను స్వచ్ఛత అంశాల వైపుగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలో విజయ్ కుమార్, కవిత, సుధాకర్, సంధ్యారాణి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ కాలేజీలో, స్పాట్ అడ్మిషన్లు.

**వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్:**

వట్టిపల్లి మండలం పోతుల బొగుడ గ్రామ శివారులో గల మోడల్ స్కూల్ అండ్ కాలేజీలో ,ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు, ఖాళీగా ఉన్న సీట్లు స్పాట్ అడ్మిషన్లు జరుగుచున్నట్లు ప్రిన్సిపల్ దీనామీనా తెలియజేసినారు. ఆసక్తిగల విద్యార్థులు, వర్జినల్ సర్టిఫికెట్లు టిసి /ఎస్ఎస్సి పాస్ మెమో, ఆధార్ తీసుకొని వచ్చి, స్పాట్ అడ్మిషన్లు పొందగలరు, బాలికలకు హాస్టల్ వసతి కలదు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోగలరని, పాఠశాల ప్రిన్సిపల్ కోరుచున్నారు.

# భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న వాగులను పరిశీలించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్, అధికారులు నాయకులు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాయికోడ్ మండలంలోని నాగ్వార్-ఇటికేపల్లి గ్రామాల వాగు, కుస్నూర్ లోని గుర్మిళ వాగు,యూసుఫ్ పూర్ లోని పిట్ట వాగు పొంగిపొర్లుతు రాకపోకలకు అంతరాయం కలగడంతో గురువారం నాడు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య,తహశీల్దార్ ఆశాజ్యోతి,ఎస్సై చైతన్య కిరణ్,మండల నాయకులు,అధికారులతో కలిసి ఆయా ప్రదేశాలను పరిశీలించి వర్షం కారణంగా ఎగువ నుండి వరద ప్రవహంతో వాగులు పొంగిపొర్లుతు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతునందున సమస్యలను మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి ఆయా గ్రామాల్లో వంతెనలు నిర్మాణం కొరకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు,అలాగే నాయకులు,అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు.ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు,వీరభద్రేశ్వర ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్),డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ ఒగ్గు శ్రీనివాస్ ,కాంగ్రెస్ ,కాంగ్రెస్ పార్టీ యూత్ మాజీ అధ్యక్షుడు ఎ. ప్రభాకర్,రాయికోడ్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కేదరినాథ్ పాటిల్, మాజీ సర్పంచ్ సతీష్ కుమార్,మాజీ ఎంపీటీసీ పండరీ,నాయకులు జ్ఞానేశ్వర్, మరియు, ఇతర నాయకులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది,పోలీస్ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 1 న ధర్నా విజయవంతం చేయాలి




**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

నూతన పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 న జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని జేఏసీ చైర్మన్ దొంత నరేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక టీఎన్జీవో భవన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ భాగస్వామ్య సంఘాలతో కలిసి మాట్లాడారు. నూతన పెన్షన్ విధానం సిపిఎస్ ఉద్యోగులకు ప్రమాదకరంగా మారిందని, కేంద్ర ప్రభుత్వం పి ఎఫ్ ఆర్ డి ఏ బిల్లు రద్దు చేయాలన్నారు. పాత పెన్షన్ సాధన కోసం సంఘటితంగా ఉద్యమ కార్యచరణ రూపొందించాలన్నారు. జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం, ప్రజల ఆకాంక్ష మేరకు జిల్లాను చార్మినార్ జోన్లో కలపాలని, జోన్ సాధన కోసం పదునైన ప్రత్యేక కార్యాచరణ కు ప్రణాళిక రూపకల్పన చేసి త్వరలోనే అమలు పరుస్తామని అన్ని వర్గాల ఉద్యోగులు, నిరుద్యోగులు మరియు విద్యార్థులు కలిసి రావాలని కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు పద్మారావు, శ్రీనివాస్ టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మినికె రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ, జిల్లా సహాధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాషా, ఉపాధ్యక్షులు యండి ఫజులుద్దీన్, సంయుక్త కార్యదర్శి పోతురాజు శంకర్, పంపరి శివాజీ, కిరణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు సలావుద్దీన్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు జంగం నగేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఫోరం కార్యదర్శి మొగులయ్య, సలీం, సంతోష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా కొలువుదీరిన గణనాథుడు

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**



మెదక్ జిల్లా పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని వీధుల్లో విగ్నాలను తొలగించే విఘ్నేశ్వరుని విగ్రహాలు బుధవారం కొలువు దీరాయి. నవరాత్రుల సందర్భంగా వినాయక ఉత్సవ కమిటీలు రెండు, మూడు రోజుల ముందు నుండే మండపాలను అందంగా అలంకరించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అన్ని గ్రామాల్లో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. గణనాథుడు కొలువు తీరే సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రులు సంతోషంగా సాఫీగా జరగడానికి మెదక్ పట్టణంలోని శ్రీనివాస గణేష్ మండలి ఆధ్వర్యంలో ఉత్సవకమిటీ నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు అందించి అన్ని చర్యలు తీసుకున్నారు. పట్టణంలో మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో వినాయక చవితి పండగను పురస్కరించుకొని కొలువు దీరిన గణపతులకు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటుచేసిన గణేష్ మండపం లో వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ప్రత్యేకపూజలు జరిగాయి. గ్రామ పంచాయతీకార్యా లయ ఎదుట ఏర్పాటు చేసిన మండపంలో గణపతి ప్రతిమను గ్రామపంచాయతీ గణేష్ ఉత్సవ కమిటీ కలసి ప్రతిష్ఠించారు. ఈఉత్సవ కార్యక్రమంలో , ప్రత్యేక పూజలు చేశారు. వీరితోపాటు ఉత్సవ కమిటీ సభ్యులు పూజా కార్యక్రమంలో హాజరయ్యారు. అనంతరం తీర్థ ప్రసాద వినియోగాలు పులిహోర, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.

## భారీ వర్షాల వల్ల కూలిన ఇల్లు

**నిజాంపేట్ మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండలం, రాంరెడ్డి పేట్ గ్రామంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు వలన,ధనరాజ్ గౌడ్ భూమా గౌడ్ ఇల్లు కూలిపోవడం జరిగింది కావున ప్రభుత్వం వారికీ ఏదైనా సహాయం అందించగలరు వారికీ ఇల్లు బాగుచేయించుకునే పరిస్థితి కూడా లేదు గుంట భూమికూడా లేకుండ ఆర్థికంగా పరిస్థితి బాగా లేనందును ప్రభుత్వం అధికారులు చొరవ చేసుకొని ఆర్థికంగా సహాయం చేయగలరనీ బాధితుడు కోరుతున్నాడు

## నవోదయ విద్యాలయం, పరిశ్రమల స్థాపనకు చర్యలు

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషనల్ కలెక్టర్ మాధురి శుక్రవారం జిన్నారం గడ్డపోతారం మున్సిపాలిటీల పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా జిన్నారం మున్సిపల్ పరిధిలోని నల్తూరు గ్రామం సర్వే నంబర్ 159లో ఏర్పాటు చేయనున్న నవోదయ విద్యాలయానికి సంబంధించి స్థల పరిశీలన చేశారు. అనంతరం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని అలీనగర్ సర్వేనెంబర్ 27లో పారిశ్రామికవేత్తల అభ్యర్ధన మేరకు పరిశ్రమల ఏర్పాటుకు అనువైన స్థలాన్ని మున్సిపల్ యంత్రాంగంతో కలిసి పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ పరిశీలన రిపోర్టులను జిల్లా కలెక్టర్కు వివరించనున్నట్లు రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ దేవదాస్,ఆర్ఐ జయప్రకాష్ నారాయణ,సర్వేయర్ సంగీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ ను సన్మానించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు

**సదాశివ పేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివపేట మున్సిపాలిటీకి నూతనంగా వచ్చిన కమిషనర్ శివాజీని మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతోష్, వాజిద్, లాజర్,నితిన్, దిలీప్ నరేష్ నవీన్ రాహుల్ సుమన్, నందు, శశి, యూసఫ్, శీను, తదితరులు పాల్గొన్నారు.

## భారతి నగర్ డివిజన్‌లో వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

**రామచంద్రాపురం మేజర్ న్యూస్**

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు భారతి నగర్ డివిజన్‌లో కొలువుదీరిన గణనాథులను కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లో గల ఏం.ఐ.జీ బి పార్కు, సి పార్కు, జవీద్ పార్కు, నవ భారత్ పార్కులలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానికులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి మహా గణపతి ఆశీస్సులు అందుకున్నారు.



# జిల్లా లో ని పాఠశాలల్లో శౌచాలయాల సమస్యకు చెక్

## 231 పాఠశాలల్లో రూ.4.62 కోట్లతో టాయిలెట్ల నిర్మాణం

**సంగారెడ్డి, ఆగస్టు 29:మేజర్ న్యూస్.**

“సార్.. బ్రేక్ టైమ్‌లో టాయిలెట్‌కి వెళ్లాలంటే లైన్లో నిలబడాలి. కొన్ని పాఠశాలల్లో అయితే ఒకటే టాయిలెట్ ఉంటుంది. కొన్నింటి తలుపులు పాడైపోయాయి. మేమంతా బయటికి వెళ్లాల్సి వస్తుంది..” ు ఇది జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ వేదన.ఇలాంటి సమస్యలకు త్వరలో ముగింపు కానుంది. జిల్లాలోని 231 ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్ల నిర్మాణానికి రూ. 4.62 కోట్లు మంజూరయ్యాయని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రకటించారు. ఈ నిధులు ఎన్ఆర్ఎజిఎస్ కింద విడుదలయ్యాయని, టాయిలెట్ నిర్మాణ పనులను పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపడతామని ఆయన తెలిపారు.

విద్యార్థులకు ఊరట

టాయిలెట్ల లేమితో ఇప్పటివరకు విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా బాలికల చదువుపై ప్రతికూల ప్రభావం పడుతుందనే ఆందోళన తల్లిదండ్రుల్లో ఉండేది. కొత్తగా నిర్మించబోయే టాయిలెట్లతో విద్యార్థులకు ఊరట లభించనుంది.

మరిన్ని వసతుల కోరిక

అయితే, టాయిలెట్లతో పాటు తాగునీరు, హ్యాండ్‌వాష్ వసతులు కూడా ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.“శుభ్రమైన వాతావరణం ఉంటేనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు. టాయిలెట్ల నిర్మాణం మంచి ఆరంభం. కానీ వాటి సంరక్షణకు కూడా అధికారులు శ్రద్ధ చూపాలి” అని తల్లిదండ్రులు చెబుతున్నారు. కొత్తగా మంజూరైన నిధులతో పాఠశాలలలో శౌచాలయాల సమస్య పరిష్కారమైతే, విద్యార్థులు మరింత సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకునే వీలు కలుగనుంది.

# వినాయక నిమజ్జ ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ పుష్ప నగేష్



**రామచంద్రపురం మేజర్ న్యూస్**

గణపతి నవరాత్రుల సందర్భంగా ఈరోజు నుంచి జరగనున్న వినాయక నిమజ్జనం నేపథ్యంలో రామచంద్రపురం డివిజన్ లో ఉన్న ఓల్డ్ రామచంద్రపురం రాయసముద్రం చెరువు వద్ద నిర్మించిన కోనేరు వద్ద జిహెచ్ఎంసి ద్వారా జరుగుతున్న ఏర్పాట్లను దగ్గర ఉండి పరిశీలించిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ గారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందిలు కలగకుండా చర్యలు తీసుకోవాలని క్రేన్ ఆపరేటర్స్ కు సూచించారు.అలాగే ఎవ్వరినీ కోనేరు లోపలకు రాకుండా చూడాలని,చెరువు లో నీరు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి ఎవ్వరిని చెరువు వద్దకు వెళ్లకుండా చూడాలని ఆదేశించారు.అలాగే తెలంగాణ పోలీస్ విభాగం ద్వారా ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరాలు ఏర్పాట్లను కూడా పరిశీలించారు.వారితో జిహెచ్ఎంసి ఏఎంవోహెచ్ విజయ్ మోహన్,ఎస్ఎస్ కేశవులు,ఎస్ఆర్పి మల్లికార్జున్,ఏఈ దివ్య,ఏఈ తిరుపతయ్య, సూపర్వైజర్లు మల్లికార్జున్, ఇజాజ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కావలి నగేష్,చిగురు శ్రీను,అప్పల భాస్కర్,కిరణ్ గౌడ్,రాములు యాదవ్, సామ్రాట్, సుంకు స్వామి, రఫీక్, మల్లేష్,హన్మంతు తదితరులు.

# సాయి గణేష్ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన ఎంపీ రఘునందన్ రావు



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

శుక్రవారం నాడు సదాశివపేటలో మెదక్ జిల్లాలోనే అతిపెద్ద సాయి గణేష్ షాపింగ్ మాల్ ను ఎంపీ రఘునందన్ రావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ సాయి గణేష్ షాపింగ్ మాల్ ను ఏర్పాటు చేసిన రేవులపల్లి మల్లికార్జున్ ను అభినందించడం జరిగింది. షో రూమ్ లో ఏర్పాటు చేయడం ద్వారా మరికొందరికి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంపీ రఘునాథ్రావును రావులపల్లి మల్లికార్జున్, జీర్లపల్లి వెంకన్న శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జీర్లపల్లి సంజయ్ గుప్తా, జిర్లపల్లి అజయ్ గుప్తా, బిజెపి నాయకులు రాజేశ్వర రావు దేశ్పాండే, మాణిక్ రావు, కోవూరి సంగమేశ్వర్, తోట చంద్రశేఖర్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని తాసిల్దార్ గ్రౌండ్ లో గల గ్రంధాలయని శుక్రవారం సందర్శించి చదువుకోడానికి వచ్చిన విద్యార్థులకు గ్రంథాలయంలో సౌకర్యాల గురించి మరియు అన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా అని విద్యార్థులతో అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రమేష్ చౌహాన్ బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, నియోజకవర్గం వ్యవసాయ అధికారి నూతన్ కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్ వాహనదారుల ఇబ్బందులు

**సంగారెడ్డి, ఆగస్టు 29:మేజర్ న్యూస్.**



“రెడ్ లైట్ పడితే ఆగాలి, గ్రీన్ అయితే వెళ్లాలి.. కానీ ఇక్కడ మాత్రం ఎరుపూ లేదు, పచ్చా లేదు. ఎవరి దారిన వారు వెళ్తున్నారు. అదృష్టం ఉంటే తప్ప ప్రమాదం తప్పదు..” అని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంగారెడ్డి ప్రభుత్వ అతిథి గృహం ముందు ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ గత నాలుగు రోజులుగా పనిచేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు ఎవరికి వారు అడ్డదిడ్డంగా వెళ్తుండటంతో రోడ్డు మీద గందరగోళం నెలకొంది.పోలీసుల నిర్లక్ష్యంపై వాపో సిగ్నల్స్ పనిచేయకపోవడంతో పలు సార్లు పోలీసు అధికారులకు విన్నవించినా స్పందన లేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “చిన్నపాటి లోపం ఉన్నా వెంటనే మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలి. కానీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇలాగే కొనసాగితే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది” అని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా చర్య తీసుకోవాలి రహదారిపై క్రమశిక్షణకు ట్రాఫిక్ సిగ్నల్స్ ఎంత ముఖ్యమో అందరికీ తెలిసిందే. వాటి పనితీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు రిస్క్ తీసుకోవాల్సి వస్తోంది. “ఇప్పటికైనా అధికారులు స్పందించి సిగ్నల్స్ మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలి” అని వాహనదారులు కోరుతున్నారు.

## నూతన ఫైర్ అండ్ రెస్క్యూ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని ఫైర్ స్టేషన్ కార్యాలయం ఎదుట శుక్రవారం నూతన ఇసుజు ఫైర్ అండ్ రెస్క్యూ వాహనం మరియు అంబులెన్సు వాహనాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలకు మరియు రైతులకు తెలియజేయునది ఏమనగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి మెదక్ జిల్లాకు మరియు ముఖ్యంగా నారాయణఖేడ్ నియోజకవర్గానికి ప్రత్యేక రెస్క్యూటీమ్ నారాయణఖేడ్ ఫైర్ స్టేషన్ లో ఏర్పాటు చేయడం జరిగింది కావున నియోజకవర్గంలో ఎక్కడైనా వర్షాల వలన ప్రజల ఇబ్బందులు ఎదురైతే అలాగే ఎక్కడైనా చెరువుల యొక్క వంతెనను తెగి ప్రజలకు ఇబ్బంది ఉండదులు ఎదురైతే ఎక్కడికైనా ప్రయాణించే సమయంలో అకస్మాత్తుగా ప్రమాదానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్: 101 మరియు ఫైర్ ఆఫీసర్ కార్యాలయం మొబైల్ నెంబర్ 1)8712699392,2)8712699393 నెంబర్లను సంప్రదించి ఫైర్ ఆఫీసర్ యొక్క సేవలను మరియు ప్రభుత్వ సేవలను ఉపయోగించాల్సిందిగా కోరుతున్నామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట ఫైర్ ఆఫీసర్ బృందం మరియు ప్రత్యేక రెస్క్యూ టీం సభ్యులు, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రమేష్ చౌహాన్ బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, బి రాజు నారాయణఖేడ్ మున్సిపల్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## శ్యామ నాయక్ తండ రోడ్డు వంతెనను పరిశీలించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోనీ నాగల్ గిద్ద మండల పరిధిలోని సక్రునాయక్ తండా నుండి శ్యామ నాయక్ తండకు వెళ్ళే రహదారి మార్గంలో గల వాగును శుక్రవారం పరిశీలించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే తండా వాసులతో మాట్లాడుతూ సక్రునాయక్ తండా నుండి శ్యామ నాయక్ తండ కు మరియు కారస్ గుత్తి నారాయణఖేడ్ కి వెళ్ళడానికి శ్యామ నాయక్ తండ ప్రజలకు ఈ వాగు వలన రాకపోకలకు అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని తండా ప్రజలు నా దృష్టికి తీసుకొని రావడంతో నేను వెంటనే అధికారులతో మాట్లాడి ఎట్టి పరిస్థితుల్లో ఈ తండాకు వంతెన అత్యవసరం అని వెంటనే మంజూరు చేసి వంతెన నిర్మాణ పనులను మొదలు పెట్టాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అధికారులకు సూచించమని అన్నారు

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడప్పుడు 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణా 8 లక్షల కోట్ల అప్పు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని మొత్తం దివాలా తీయించారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అయిన సరే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తు టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను కొంచెం కొంచెం కట్టుకుంటూ రాష్ట్రన్నీ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు కనీసం ఇలాంటి చిన్న చిన్న వంతెలను కూడా నిర్మించలేదని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ మనోహర్ పాటిల్, గుండెరావు పాటిల్, నారాయణ జాదవ్ శంకర్ నాయక్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రమేష్ చౌహాన్,మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి, బి,రాజు, రహీమ్, తదితర ముక్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే




**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగల్ గిద్ద మండల ఔదత్ పూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలని ఉద్దేశంలో భాగంగా అర్హులైన బహు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలను సహాయం అందిస్తున్న సందర్భంగా శుక్రవారం ఔదత్ పూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కవిత జాదవ్ బిక్కు నాయక్ తో మాట్లాడుతూ ఇండ్లను తొందరగా నిర్మించుకోవాలని ఇండ్ల నిర్మాణాన్ని బట్టి బిల్లును మీ ఖాతాలలో డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే సంజీవరెడ్డి లబ్ధిదారులతో అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ నర్సింగ్ రావు పాటిల్ సంతోష్, రహీమ్, పండరి, హన్మంతు మరియు ఇందిరమ్మల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



# వరద ముంపు గ్రామాలను ప్రభుత్వం ఆదుకోవాలి

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి



గత వారం రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగాను మరీ ముఖ్యంగా మెదక్. కామారెడ్డి జిల్లాలో వర్షాలు వరద ముంపు వల్ల నష్టపోయిన ప్రజలను కచ్చితంగా ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. మరీ ముఖ్యంగా చనిపోయిన కుటుంబాలకు ప్రతి ఒక్కరికి 25 లక్షల చొప్పున పరిహారం ఇస్తూ నీట మునిగిపోయి నష్టపోయిన పంటలకు ప్రతి ఎకరాకి 25వేల రూపాయల చొప్పున నష్టపరిహారం మరి ప్రభుత్వం అందించాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం మరి ముఖ్యంగా ఈ రెండు జిల్లాల్లో భారీ ఎత్తున పంట నష్టం జరిగిన విషయాన్ని మన పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకొని ప్రతి ప్రతి ఎకరాకు కూడా నష్టపరిహారం అందించే విధంగా మరియు రిపోర్టులు తయారుచేసి అటు ప్రభుత్వానికి మరియు అదే విధంగా పార్టీకి అందజేయవలసిందిగా పార్టీ నాయకులను కార్యకర్తలను కోరుతున్నాను అన్నారు..

# గణనాథుని సేవలో ఎస్పీ. శ్రీనివాసరావు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి

శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుడి పూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించిన మెదక్ ఎస్పీ డివి.శ్రీనివాస రావు . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలన్నారు. నవరాత్రి ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ పోలీస్ వారికి సహకరించాలని,ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు నిమర్జనం శుభ యాత్ర శాంతియుతంగా నిర్వహించుకోవాలని ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.గత మూడు రోజులుగా జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల వల్లన చేప్పట్టిన రక్షణ చర్యలను ప్రత్యక్షంగా పర్యవేక్షించామని అన్నారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచే బాధ్యతను పోలీసులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు అని పేర్కొన్నారు.ఎస్డిఆర్ఫ్ , ఎన్డిఆర్ఫ్ పోలీస్ బృందాలు సమన్వయంతో పని చేసి ప్రజల ప్రాణాలను రక్షిస్తున్నారన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టినా చెరువులు, వాగులు, వంకలు ఇంకా ప్రమాదకరంగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రయాణాలు చేయవద్దని సూచించారు.ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ కృషి చేస్తారని, ఎలాంటి సహాయం కావాలన్నా తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.

# రాయన్ పల్లి ప్రాజెక్టును సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి

మెదక్ మండలంలోని రాయన్ పల్లి ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్రెడ్డి పరిశీలించారు.ఈ సందర్బంగా మాట్లాడుతు.. రాయన్ పల్లి ప్రాజెక్ట్ దిగువన 2000 ఎకరాల్లో పంట పొలాలకు నీటిని అందిస్తున్నదాని అన్నారు. ప్రాజెక్ట్ సంబంధించిన పుష్పల వాగు పైన నిర్మించిన దోనే పంపింగ్ ఛానల్ నీళ్ల సరఫరా కెనాల్ కు పంపింగ్ చేసేది ఈ దోనే. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద ఉధృతికి దిమ్మెలు దోనే కొట్టుకపోయిది అన్నారు.దీని వల్లనా 2000 ఎకరాలకు నీళ్లు అందించే వసతి పోయిది.కాబ్బటి 7 గ్రామాలకు సంబదించిన పంట పొలాలకు నీటి సౌకర్యం కలిగే వసతి కూడా లేకుండా పొయ్యింది అన్నారు. దీని వల్లనా రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురువుతాయి. ప్రభుత్వం వెంటనే ఈ దోనే పనులను పునరుద్దరించాలి.కెనాల్ ఛానల్ పనులను యుద్ధప్రాతి పదికన పనులను నిర్మించి రైతులకు ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇలాంటి విపత్తు పరిస్థితులలో ప్రభుత్వం ఈ దోనే నిర్మాణ పనులను వెంటనే చెపట్టాలని పేర్కొన్నారు.వీరితోపాటు జడ్పీ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్ , నాయకులు కిష్టయ్య ,రవీందర్ తదితరులు ఉన్నారు .

# భారీ వర్షాలతో నిండుకుండల మారిన చెరువులు.

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి



భారీ వర్షాలు వరదల కారణంగా జిల్లాలో అన్ని చెరువులు నిండుకుండని తలపిస్తున్నాయని, వినాయక నిమజ్జనాల సమయంలో భక్తులు తస్మాత్ జాగ్రత్త అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలు వరదల కారణంగా కలెక్టర్ చెరువుల పరిస్థితిపై కలెక్టర్ మాట్లాడుతూ... మెదక్ జిల్లాలో 2632 చెరువులు భారీ వర్షాల కారణంగా వరద నీటితో పూర్తిగా నిండిపోయి నిండుకుండ లాగా ఉన్నాయన్నారు. 26 చెరువులు కోతకు గురై నాయని ఇతర చెరువులు,తూములు, హెడ్ వాల్వ్ దెబ్బతినే ప్రమాదాలు కనబడుతున్నాయన్నారు. వినాయక నిమజ్జన సమయంలో భక్తులు తప్పనిసరిగా పోలీస్, రెవెన్యూ మున్సిపాలిటీ , పంచాయితీ అధికారుల సూచనలు సలహాలు తప్పక పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

# మరమ్మత్తు చర్యలను సత్వరమే పూర్తి చేయండి

పాపన్నపేట మేజర్ న్యూస్:



ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావంతో ధ్వంసమైన రోడ్లను సత్వరమే పూర్తి చేయాలని మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పాపన్నపేట మండల పరిధిలోని నార్సింగి – పెద్ద శంకరంపేట రహదారిలో నార్సింగి కల్వర్టు వద్ద ధ్వంసమైన రోడ్డును, కల్వర్టును పరిశీలించారు. భారీ వాహనాలను అనుమతించకుండా ఆర్ అండ్ బి,పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట స్థానిక తహశీల్దారు సతీష్ కుమార్, ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఆర్ అండ్ బి ఏఈ రవికుమార్, ఆర్ఐ శరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బీబీపేట చెరువును సందర్శించిన ఎస్ఐ రాజేష్

రామాయంపేట మేజర్ న్యూస్

గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు కామారెడ్డి జిల్లా బిబిపేట పెద్ద చెరువు బుంగ పడిన విషయం తెలిసిందే.బిబిపేట చెరువును నిజాంపేట ఎస్ఐ రాజేష్,తో పాటు రాంపూర్ గ్రామ ప్రజలు సందర్శించి బుంగను పూడ్చేలా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టామని తెలిపారు.అందుబాటులో గల గ్రామాల యువకులు చెరువు వద్దకు వచ్చి వారికి తోచిన సహాయం చేసినట్లయితే ముంపు గ్రామాల ప్రజలకు రక్షణ కల్పించిన వారిని అవుతామని తెలవడంతో రాంపూర్ గ్రామ ట్రాక్టర్ యజమానులు స్వచ్ఛందంగా మట్టిని చెరువు వద్దకు తరలించి గండిని పూడ్చే ప్రయత్నాలు చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు గౌస్,దుబ్బరాజా గౌడ్,రాంపూర్ గ్రామ యువకులు ఉన్నారు.



# గ్రామాల్లో పర్యటించిన పాపన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు

పాపన్నపేట మేజర్ న్యూస్:



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ధ్వంసమైన రోడ్లు, కూలిన ఇండ్లు, కల్వర్టులను, నీట ముడిన పంట పొలాలను శుక్రవారం పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. మండల పరిధిలోని తమ్మాయిపల్లి, రాజ్య తాండ, నార్సింగి గ్రామాలలో ముఖ్యంగా రాజ్యా తాండ వెళ్ళే దారిలో కోతకు గురైన రోడ్డును, కూలిన ఇండ్లను, నార్సింగి – పెద్ద శంకరంపేట దారిలో ధ్వంసమైన రోడ్లను, కల్వర్టులను పరిశీలించారు. మిన్ పూర్ పాపన్నపేట మధ్యన బారా కానల వద్ద వరద ప్రవాహాన్ని, నీటమునిగిన పంట పొలాలను పరిశీలించారు. రోడ్లు, పంట పొలాలు, కూలిన ఇండ్ల పరిస్థితిని సంబంధిత అధికారులకు వివరించిన నాయకులు వరద నష్టాన్ని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి తీసుకువెళ్లారు. మరమ్మత్తు చర్యల కోసం ఎమ్మెల్యేను కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, పరిటి మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, మాజీ ఎంపీటీసీలు ఆకుల శ్రీనివాస్, రమేష్ గౌడ్, నాయకులు బాబర్ పటేల్, సంతోష్ రెడ్డి, గౌస్ పాషా, జనార్ధన్ రెడ్డి, సంజీవరెడ్డి, ప్రేమ్ రాథోడ్, డీలర్ శ్రీనివాస్, హీరోలాల్, రాజు నాయక్, నరేందర్ గౌడ్, ముశేట్టి కిష్టయ్య, అర్కెల సాయిలు, చోటు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియల్ సర్వే కాదు.. ఫీల్డ్ సర్వే చేయాలి



## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

మెదక్, కామారెడ్డి జిల్లాలో అకాల వర్షాలతో నష్టపోయిన గ్రామాలను, పోచారం ప్రాజెక్టు ను సిపిఎం బృందం పర్యటన శుక్రవారం చేసింది. అనంతరం మెదక్ పట్టణంలో కేవల్ కిషన్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ మాట్లాడుతూ... పోచారం ప్రాజెక్టు ప్రమాదంలో ఉందని, ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేయడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు. ప్రాజెక్టు ప్రమాదంలో ఉందని తెలిసిన ఎందుకు ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. 108 ఏండ్ల చరిత్ర కలిగిన ప్రాజెక్టు కాపాడే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం కు లేదా అని ప్రశ్నించారు. 10,500 ఎకరాలు సాగు నీరు అందిస్తుందని, ప్రాజెక్టు కు ప్రమాదం జరిగితే 14 గ్రామాలు మునిగిపోతయని అన్నారు.

రోడ్డులు తెగిపోవడం వలన జిల్లా కేంద్రం తో 60-70 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయినయని, వరదల్లో ఇద్దరు కొట్టుకుపోయారని అన్నారు. జిల్లాలో 12 బస్తిలు, 8 గ్రామాలు నీటమునిగయని అన్నారు. దుప్సింగ్ తాండ నీటమునిగిన జిల్లా యంత్రాంగం సరిగా స్పందించలేదని అన్నారు. జిల్లాలో 107 చోట్ల విద్యుత్ అంతరాయం ఏర్పడిందని, విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రామాయంపేట బాలికల హాస్టల్, మెదక్ పట్టణంలోని పాలి టెక్నికల్, జూనియర్ కళాశాల నీళ్లలో ఉంటే జిల్లా కలెక్టర్ ఎందుకు పర్యటన చేయలేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా

5 లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగిందని అన్నారు. పంట నష్టం పై కేంద్రం ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారులు తెగిపోతే కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని అన్నారు. ఇండ్లలోకి నీళ్లు రావడం వలన ప్రతి కుటుంబం సుమారు 15 లక్షల వరకు ఆస్థి నష్టం జరిగిందని అన్నారు. ముంపు గ్రామాల ప్రజలకు ఆహారం, మంచి నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని అన్నారు. రాష్ట్రానికి అవసరం అయిన యూరియాను తీసుకురావడంలో బీజేపీ కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు విఫలం చెందినరాని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు బీజేపీ ఎంపీలకు పట్టదా అని ప్రశ్నించారు.

ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి జి .నరసింహ రావు, యం అడివయ్య, వెంకట్రాములు, జిల్లా కార్యదర్శి నర్సమ్మ, కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్ర శేఖర్, మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం, కె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ సిద్దిపేటకు ఆర్టీసీ బస్సులు బంద్

**రామాయంపేట మేజర్ న్యూస్**

భారీ వర్షాల నేపథ్యంలో నందిగామ గ్రామం వద్ద బ్రిడ్జి కూలిపోవడం వల్ల మెదక్ నుంచి సిద్దిపేటకు వెళ్లే ఆర్టీసీ బస్సులు నిలిపి వేశారు. మెదక్ నుంచి సిద్దిపేటకు వెళ్లే ప్రయాణికులు అత్యవసర సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని తెలిపారు. నీటి ప్రభావం తగ్గిన వెంటనే ప్రత్యామ్నాయంగా ఆర్అండ్బీ అధికారులు తాత్కాలిక రోడ్డును వేయించి రవాణాను పునరుద్ధరిస్తామన్నారు.

## పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి జావిద్

**రేగోడు మేజర్ న్యూస్:**

వరి, పత్తి పంటలను మండల వ్యవసాయ అధికారి జావిద్ శుక్రవారం మండల కేంద్రమైన రేగోడు తో పాటు మండలంలోని గజ్వాడా, వ్యవసాయ క్షేత్రాల్లో పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పత్తి పంటలో నీరు అధికంగా ఉంటే వెంటనే తొలగించాలని సూచించారు. ఎరువుల వాడకం, పై పాటుగా వేసే ఎరువులు, పురుగు మందుల పిచికారిని తాత్కాలికంగా నిలిపివేయాలని, వర్షాలు తగ్గిన తరవాత పంట త్వరగా కోలుకోవటానికి, లీటరు నీటికి 5 గ్రా: చొప్పున 19.19.19 ద్రావణాన్ని లేదా లీటరు నీటికి 5-10 గ్రాముల మల్టి కెని పిచికారి చేయాలని తెలిపారు. పత్తిలో అధిక వర్షాల కారణంగా వడలు తెగులు ఆశించే అవకాశం ఉందని, దీని నివారణకు లీటరు నీటికి 3 గ్రా: కాపర్ ఆక్సీక్లోరైడ్ కలిపి మొక్కల మొదళ్ళలో తడిసే విధంగా పిచికారి చేయాలని తెలిపారు. వర్షాలు తగ్గిన తర్వాత పొలంలో అంతర కృషి చేయడం వల్ల కలుపు మొక్కలను తొలగించడంతో పాటుగా పొలంలో అధిక తేమను తగ్గించు కోవచ్చని రైతులకు మండల వ్యవసాయ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు కావ్య, భూలక్ష్మి, మహేష్, రైతులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాలలో బస చేసిన అధికారులు

**రామాయంపేట మేజర్ న్యూస్**



గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కామారెడ్డి జిల్లా బీబీపేట పెద్ద చెరువు గండి పడడంతో చెరువు కట్ట ఏ క్షణంలో అయినా తెగిపోతుందనే నేపథ్యంలో ముందస్తు చర్యగా అధికారులను ముంపు గ్రామాలు అయినటువంటి నస్కల్, రాంపూర్, నందగోకుల్, గ్రామాలకు పంపించారు. గ్రామస్తులకు భరోసాగా రాత్రి వేళలో గ్రామంలోనే అధికారులు బస చేయడం జరిగింది. ఈ సందర్భంగా తాహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ బిబిపేట చెరువు కట్ట ప్రమాదపు స్థాయిలో ఉన్నందున ఎంపీడీవో, రెవెన్యూ, పోలీస్ శాఖ సిబ్బందితో పాటు 40 మంది ఎస్డిఆర్ఎఫ్ బృందాలు అలర్ట్ గా ఉన్నాయని తెలిపారు. ముంపు గ్రామాల ప్రజలను నస్కల్ గ్రామంలోని రైతు వేదిక, హైస్కూల్ లో నివాసం ఏర్పాటు చేసి గ్రామస్తులకు ఉదయం టిఫిన్ తో పాటు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తూ సురక్షిత ప్రాంతాల్లో ఉంచడం జరిగిందన్నారు. బీబీపేట చెరువు వద్ద ఉన్నటువంటి గండి ని పూడ్చి వేసే పనిలో అధికారులు శ్రమిస్తున్నారని తెలిపారు. చెరువుకట్ట తెగిపోతే అల్లర్టుగా అన్ని శాఖల వారిని అందుబాటులో ఉంచారని ప్రజలు ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ, ఆర్ ఐ ప్రీతి, ఇన్చార్జ్ ఎంపీఓ వెంకట నరసింహారెడ్డి, కార్యదర్శిలు నర్సింలు, ప్రశాంత్ గౌడ్, మమత, గ్రామస్తులు లింగం గౌడ్ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## తిరగరాయని చరిత్ర సృష్టించిన ధ్యాన్చంద్




**రామాయంపేట మేజర్ న్యూస్**

,,, భారతదేశ హాకీ మాంత్రికుడైన ధ్యాన్చంద్ తన అకుంఠిత దీక్షతో క్రీడా చరిత్రలో ఎవరు తిరిగి రాయని చరిత్ర సృష్టించాడని రామాయంపేట సమీకృత హాస్టల్ వార్డెన్ చంద్ర శేఖర్ ఆయన రామాయంపేట కళాశాల మైదానంలో హాకీ క్రీడాకారుడు లెజెండ్ ధ్యాన్చంద్ 111వ జయంతి సందర్భంగా స్థానిక యువజ్యోతి స్పోర్ట్స్ ఫుట్బాల్ అకాడమీ సిద్దిపేట మై భారత్ యువ భారత్ కేంద్రం ద్వారా చేసిన జయంతి క్రీడా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉత్తమ క్రీడాకారుడుగా ప్రపంచ స్థాయిలో ఒలంపిక్ పోటీలలో భారతదేశానికి వరుసగా మూడుసార్లు ఆకి క్రీడలో బంగారు పథకాలను అందించటలో ముఖ్యపాత్ర వహించాడు. అన్నారు అలాంటి క్రీడాకారుని భారత క్రీడాకారులు అనుసరించాలని 1000 గోలు సాధించి ప్రపంచ చరిత్రలో నిలిచిన ఆయనకు తప్పనిసరిగా భారతరత్న ఇవ్వాల్సి ఉందా ని ప్రభుత్వము అందించాలని కోరారు యువ జ్యోతి ఫుట్బాల్ అకాడమీ స్పోర్ట్స్ క్లబ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ మాట్లాడుతూ ధ్యాన్చంద్ ఉత్తమ క్రీడాకారుడే కాకుండా దేశభక్తుడని కొనియాడారు. 1932 జర్మన్ లో జరిగిన హాకీ ఒలంపిక్ ఫైనల్ పోటీలలో అప్పటి ప్రపంచ నియంత అడల్ఫ్ హిట్లర్ చూస్తుండగానే ఎనిమిదిగోలుతో ఓడించడం జరిగిందన్నారు. అది చూసిన హిట్లర్ ధ్యాన్చంద్ నూతన దేశ పౌరుషత్వం తీసుకొని తాను సేనాధిపతి పదవినిస్తానని ఆశ చెప్పాడు. కానీ ధ్యాన్చంద్ ధైర్యంగా నేను నా దేశాన్ని అమ్ముకోనని చెప్పడం పట్ల ఆయన దేశభక్తి చాటుకున్నాడు

అన్నారు. ఇంద్ర గాంధీ స్టేడియం ముందు తొలగించిన ధ్యాన్చంద్ విగ్రహాన్ని తిరిగి నిర్మించాలని విగ్రహం తొలగించడం వల్ల క్రీడాకారుల మనసు నొప్పించడం జరిగిందన్నారు. అక్కడ తిరిగి విగ్రహం స్థాపించే వరకు పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హాకీ క్రీడాకారులకు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు మెమోటలు అందించడం జరిగింది.

## రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.

**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**



ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పెద్దశంకరపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని బస్టాండ్ సమీపంలో ఎన్ హెచ్ ఎ ఐ .. పోలీస్ సిబ్బందితో కలిసి ప్రజలకు రహదారి నిబంధనలపై అవగాహన కల్పించారు.. ప్రతి ఒక్కరు వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని లైసెన్సులు కూడా కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు.. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని.. సీటు బెల్టు కూడా తప్పనిసరిగా పెట్టుకోవాలని వివరించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని పేర్కొన్నారు.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది .. ఎన్ హెచ్ ఏ ఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# భారీ వర్షానికి పెద్దశంకరపేట లో కూలిన గృహాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి..

పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్



. గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పెద్ద శంకరంపేట పట్టణంలో నీ ఇందిరా కాలనీ వడ్డెర కాలనీలో కూలిపోయిన గృహాలను శుక్రవారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పరిశీలించారు.. భారీ వర్షాలకు మురికి కాలువలు పొంగి పొర్లాడంతో తమ ఇళ్లలోకి వరద నీరు వచ్చిందని పలువురు కాలనీవాసులు మాజీ ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు.. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అన్నింటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తొందరగా పరిష్కరించేలా చూస్తామని మాజీ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.. ఆయన వెంట పీట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. పిఎసిఎస్ చైర్మన్ సంజీవరెడ్డి.. వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్. మాజీ ఎంపీటీసీ బి. దత్తు.. మాజీ సర్పంచులు నాయకులు అశోక్ శంకర్ గౌడ్ విట్టల్ గౌడ్ మాణిక్ రెడ్డి సుభాష్ అంజయ్య దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు..

## వినాయక మండపం వద్ద సామూహిక కుంకుమార్చన చేసిన మహిళలు..

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్

పెద్ద శంకరంపేట లోని పాత గ్రామపంచాయతీ వీధిలో హిందు వాహిని ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మంటపంలో శుక్రవారం మహిళలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో మహిళలందరూ సామూహికంగా ఒకేసారి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని బాధ్యులు తదితరులు పాల్గొన్నారు..

## డెంగ్యూ పేషెంట్ కు చికిత్స చేసిన ఆర్.ఎం.పి డాక్టర్....

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్.....

కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఆర్.ఎం.పి డాక్టర్ డెంగ్యూ పేషెంట్ కు చికిత్స చేయడంతో బోనగిరి యశ్వంత్ మృతి చెందాడు.మృతికి కారణమైన క్లినిక్ ను శుక్రవారం సీజ్ చేసిన జిల్లా వైద్య బృందం,వారు తెలిపిన వివరాల ప్రకారం జగదేవ్పూర్ మండల పరిధిలోని తిమ్మాపూర్ మధిర గ్రామమైన అన్నసాగరం గ్రామానికి చెందిన బోనగిరి యశ్వంత్ (10)సం రెండు రోజుల క్రితం తీవ్ర జ్వరంతో అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో యశ్వంత్ తండ్రి బోనగిరి కిష్టయ్య కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఆర్.ఎం.పి క్లినిక్ వచ్చి చికిత్స తీసుకున్నారు. గురువారం యశ్వంత్ పరిస్థితి విషమించడంతో ఆర్ఎంపీ డాక్టర్ హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి రిఫర్ చేయడంతో యశ్వంతును హైదరాబాద్ తరలిస్తుండగా మాధ్యమార్గంలో మరణించాడు.యశ్వంత్ కు చికిత్స ఎవరు,ఎక్కడ అందించారు. అని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి ఆరా తీసినట్లు తెలిసింది. శుక్రవారం కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్ఎంపీ డాక్టర్ క్లినిక్ ను జిల్లా వైద్య బృందం సీజ్ చేసినట్లు జిల్లా వైద్య బృందం తెలిపింది. మరియు కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ లో ఆర్ఎంపీ డాక్టర్ పై ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు.



# అభివృద్ధి మంత్రి దామోదర రాజనర్సింహ తోనే సాధ్యం



రేగోడు మేజర్ న్యూస్:

అభివృద్ధి వైద్య ఆరోగ్య- సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తోనే సాధ్యం అని పిసిసి సభ్యులు మున్నూరు కిషన్ అన్నారు. రేగోడు లో శుక్రవారం పిసిసి సభ్యులు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రేగోడు-మర్పల్లి బ్రిడ్జి నిర్మాణానికి రూపాలు 5 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని, కొండాపురం- జగిర్యాల చెరువు వర్షాలు పడ్డప్పుడు రోడ్డుపై నుండి నీళ్లు ప్రవహించి రాకపోకలకు ఆటంకం కలుగుతున్నందున బ్రిడ్జ్ నిర్మాణం,చౌదర్ పల్లి,ప్యారారం, మర్పల్లి,తిమ్మాపురం వాగుల పై వంతెనలకు ప్రతిపాదనలు పెట్టడం జరిగిందని అన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలు, ధ్వంసమైన రహదారుల వివరాలు సంబంధిత శాఖ అధికారులతో సమీక్షలు నిర్వహించి మంత్రి తెప్పించుకొని పంట నష్టపరిహారం,రహదారుల ధ్వంసం పై అంచనా వేసి నిధుల మంజూరు కోసం మంత్రి దామోదర రాజనర్సింహ కృషి చేస్తున్నారని అన్నారు. విపత్తులు ఏ ప్రభుత్వంలోనైనా వస్తాయని, మంత్రి నియోజక వర్గంతో పాటు ఉమ్మడి జిల్లాలో కూడా పర్యటించి పరిశీలిస్తున్నారని, ఎప్పటికప్పుడు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి చర్యలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. జాడ లేని మంత్రి దామోదర రాజనర్సింహ అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శించడం సరైనది కాదని హితవుపలికారు. వర్షాల్లో కూడా మంత్రి పర్యటనలు, అధికారులతో సమీక్ష సమావేశాలు సహాయక చర్యలు మీ కంటికి కనిపించడం లేదా అని ఎద్దేవ చేశారు. గత మీ బిఆర్ఎస్ పాలనలో రహదారులపై చెరువుల నుండి వాగుల నుండి నీళ్లు ప్రవహించి జనాల రాకపోకలకు ఇబ్బందులు పడుతుంటే మీరు ఎందుకు బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టలేరని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఎటు చూసినా దామోదర రాజనర్సింహ చేసిన అభివృద్ధి కనిపిస్తుందని పిసిసి సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పిర్యా నాయక్, సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు బియ్యం, నగదు పంపిణీ



రామాయంపేట మేజర్ న్యూస్

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నీట మునిగిన కుటుంబాలను ఆదుకునేందుకు ప్రముఖ సంఘ సేవకుడు వెంకుగారి రాజిరెడ్డి ముందుకొచ్చారు. మండల పరిధిలోని ఆర్ వెంకటాపూర్ గ్రామంలో పోసాని కుంట తెగిపోవడంతో ఇళ్లలోకి చేరిన నీటి వల్ల, నిత్యవసర వస్తువులు, బియ్యం తడిసిపోయి తీవ్ర ఇబ్బందులు పడ్డ, బాధితులకు ఆయన తరపున శుక్రవారం తన వంతు సాయంగా బియ్యం, నగదును పంపిణీ చేశారు. హైదరాబాద్‌లో నివాసముంటున్న ఆర్ వెంకటాపూర్ గ్రామ వాసి వెంకుగారి రాజిరెడ్డి, తన గ్రామంలో వరద బాధితులు పడుతున్న కష్టాల గురించి తెలుసుకుని స్పందించారు. ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, రూ. 1,000 నగదును అందజేశారు. ఆయన వ్యక్తిగతంగా హాజరు కాలేకపోవడంతో, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) నాయకుల చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జి. శ్రీనివాస శర్మ మాట్లాడుతూ, విపత్కర పరిస్థితుల్లో బాధితులకు సాయం చేసిన రాజిరెడ్డిని అభినందించారు. సమాజ సేవనే పరమావధిగా భావిస్తూ బడుగు, బలహీనవర్గాలకు ఆయన అందిస్తున్న సాయం ఎంతో గొప్పదని కొనియాడారు. టీయూడబ్ల్యూజే రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బసన్నపల్లి మల్లేశం మాట్లాడుతూ, వెంకటాపూర్ ప్రజల సమస్యలను పత్రికల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చామని, ఇలాంటి విపత్తు సమయాల్లో రాజిరెడ్డి వంటి సేవాదృక్పథం ఉన్న వ్యక్తుల సాయం అవసరమని తెలిపారు. వరదలతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు, వరద బాధ్యత సహాయం కింద వెంటనే బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేయాలని జిల్లా అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి వూడెం దేవరాజ్, రామాయంపేట మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పటేరి రాము, జర్నలిస్టులు బల్ల యాదగిరి, రామ్చంద్ర రెడ్డి, సర్దార్ సింగ్, సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ కి వినతి.....

మద్దూర్/మేజర్ న్యూస్....



మద్దూర్ ఉమ్మడి మండలంలోని జాలపల్లి, దూల్మిట్ట, లింగాపూర్, బెక్కల్,తోర్నాల, కొండాపూర్, కూటిగల్, వల్లంపట్ల, బైరాన్ పల్లి, గ్రామాల మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఉమ్మడి మద్దూరు మండల మాజీ జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి శుక్రవారం డిపో మేనేజర్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలందరికీ మరింత చేరువ చేయాలని పాఠశాల విద్యార్థులకు సకాలంలో పాఠశాలకు వెళ్లడానికి సాయంత్రం ఇంటికి చేరడానికి ఇబ్బంది లేకుండా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెక్కల్ గ్రామ మాజీ సర్పంచ్ బాలరాజు యాదవ్, లింగాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ జెల్ల శ్రీనివాస్ యాదవ్, మల్లం దిలీప్ ముదిరాజ్, జాలపల్లి మాజీ ఎంపిటిసి చెట్కూరి కళ్యాణి కమలాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



## చేర్యాల సిఐ ఎల్ శ్రీను....

మద్దూర్/మేజర్ న్యూస్....

మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దూల్మిట్ట గ్రామపంచాయతీ కార్యాలయంలో మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ అలీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వినాయక మండపాల నిర్వాహకులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చేర్యాల సిఐ ఎల్ శ్రీను హాజరై మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు వినాయక నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. మండపాల నిర్వహకులు పోలీసుల సలహాలు సూచనలు తప్పకుండా పాటించి శాంతి భద్రతలకు సహకరించాలని సూచించారు. మండపాలలో రెండు బాక్సుల టైప్ లవ్ స్పీకర్లను మాత్రమే వాడాలని రాత్రి పది గంటల నుంచి 6 గంటల వరకు వాటిని ఉపయోగించవద్దని తెలిపారు. పోలీస్ పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలని విద్యుత్ కనెక్షన్ కోసం విద్యుత్ అధికారుల పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజే సౌండ్ లకు అనుమతి లేదని ఎవరైనా డీజేలు ఉపయోగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 10 తర్వాత మైకులు బంద్ చేయాలని మండపాల వద్ద ఫైర్ సేఫ్టీ తప్పకుండా పాటించాలని ఎలాంటి విద్యుత్ షాక్ తగలకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రశాంతమైన శాంతియుత వాతావరణం లో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే 100కు డయల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. గ్రామాలలో పెట్రోలింగ్ ముమ్మరం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో తహసిల్దార్ సింహాచలం మధుసూదన్, పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్, పోలీస్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది మండపాల నిర్వాహకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం.....

మద్దూరు/మేజర్ న్యూస్....



మద్దూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సర్వర్ మోయుద్దిన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని ఈ రోజులలో తెలుగు భాష ఉనికి కోల్పోతున్న సందర్భంగా తెలుగు భాషను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల వ్యవసాయ శాఖలో ఆత్మ కమిటీ ఏర్పాటు.....

చేర్యాల/మేజర్ న్యూస్....



చేర్యాల మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖలో వ్యవసాయ శాఖ డివిజన్ అధికారి రాధిక సమక్షంలో శుక్రవారం నూతన ఆత్మ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో 25 మంది సభ్యుల తో పాటు చైర్మన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. చైర్మన్గా జక్కుల తిరుపతి మిగతా డైరెక్టర్లను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం వ్యవసాయ అనుబంధాల సంస్థల నూతన టెక్నాలజీ రైతులకు అందించడమే ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో గాయపడిన మాజీ సర్పంచ్ కి పరామర్శ.....

మద్దూర్/మేజర్ న్యూస్....

చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని రెవిన్యూ డివిజన్ జేఏసీ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన బైక్ ర్యాలీలో మద్దూరు మండలంలోని వంగపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మాడిశెట్టి ఆంజనేయులు ప్రమాదవశాత్తు బైక్ ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. బైక్ ప్రమాదంలో గాయపడ్డ మాజీ సర్పంచ్ ఆంజనేయులు ను శుక్రవారం రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ వకుళాభరణం నరసయ్య పంతులు, జేఏసీ వైస్ చైర్మన్ మల్లిపెద్ది మల్లేశం, బిఆర్ఎస్ మద్దూరు,దూల్మిట్ట మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, మాజీ సర్పంచులు సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడ్, ఊట్ల రవీందర్ రెడ్డి, నాంపల్లి సబిత చంద్రశేఖర్, లు తమ నివాసానికి వెళ్లి పరమార్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం జరిగిన బైక్ ర్యాలీలో గాయపడ్డ మాజీ సర్పంచ్ ఆంజనేయులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## వర్షాలు తగ్గిన తరువాతనే ఎరువులు వేయాలి......

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్.......



వర్షాలు తగ్గిన తర్వాతనే పత్తి పంటలకు ఎరువులు వేయాలని రైతులకు సూచించిన సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి
శుక్రవారం కుకునూరుపల్లి కేంద్రంలో పత్తి పంటలను ఆమె పరిశీలించారు ఈసందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న సందర్భంలో ఎట్టి పరిస్థితుల్లో పంటలకు ఎరువులను వేయరాదని,వర్షాలు తగ్గిన తర్వాత ఎరువులను వేసుకోవాలని సూచించారు. అధిక వర్షాలకు పత్తి పంట దెబ్బతినే అవకాశం ఉన్నందున వర్షాలు తగ్గిన తర్వాత ఎగరాకు 25 కిలోల యూరియా మరియు 20 కిలోల న్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను పంట మొదల్లో వేసుకోవాలని, ముంపుకు గురైన పంట త్వరగా కోలుకోవడానికి 19:19:19 లేదా 13-0- 45 లేదా 10 గ్రాముల యూరియా లీటర్ నీటిని కలిపి వారం రోజుల తర్వాత పంటకు రెండుసార్లు పిచికారి చేయాలని సూచించారు. అలాగే కుకునూరు పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్యం చికిత్స అందించాలని మెడికల్ ఆఫీసర్ సిబ్బందిని కోరారు. ఆమె వెంట ఏ.ఓ గోవిందరాజు, ఏఈఓ శ్రీహరి ఉన్నారు

## గ్రామపంచాయతీకి చలువ శవపేటిక (ఫ్రీజర్) బహుకరణ.....

మద్దూర్/మేజర్ న్యూస్....



మద్దూర్ గ్రామపంచాయతీ కార్యాలయానికి గ్రామానికి చెందిన శనివారం బాలకృష్ణ శనిగారం బిక్షపతి తన తండ్రి కీర్తిశేషులు శనిగారం సాయిలు జ్ఞాపకార్థంగా చలువ శవపేటిక (ఫ్రీజర్) ను గ్రామానికి బహుకరిస్తూ శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం వాడుకొనుటకు బహుకరించడం జరిగిందన్నారు. చలువ శవపేటిక ఫ్రీజర్ ను బహుకరించిన కీర్తిశేషులు శనిగారం సాయిలు కుటుంబ సభ్యులకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు శనిగారం బిక్షపతి, గ్రామస్తులు దామెర మల్లేశం, బూరుగు రాజు, బోయిని మనోహర్, కాంటారెడ్డి మధుకర్ రెడ్డి, లక్క పల్లి సత్తయ్య, రాచకొండ సాయిలు, రాచకొండ శ్రీనివాస్, చిలుక కిషన్, మహేందర్, కరీం, శ్రీకాంత్, సంజీవులు, సురేష్, గోపాల్, మహేందర్, శంకర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 50వేల ఆర్థిక భరోసాను అందించినకరీంనగర్ డైరీ సంస్థ చేర్మెన్..

దుబ్బాక మేజర్ న్యూస్:

కరీంనగర్ డైరీ దాని సభ్యులకు ఆర్థిక భరోసా కల్పించడంలో భాగంగా హఠాత్తుగా మరణించిన సభ్యుల కుటుంబాలకు 50, 000రూపాయలు రైతు భరోసా (బీమా) అందిస్తుందన్నారు. ఈ పథకం కింద దుబ్బాక మండలం రామక్కపేట గ్రామానికి చెందిన గుంటి నర్సింలుకు యొక్క కుటుంబానికి కరీంనగర్ డైరీ ఈ సహాయాన్ని అందించింది. డిసెంబర్ 14న జరిగిన ప్రమాదంలో మరణించిన గుంటి నర్సింలు భార్య గుంటి మాధవికి కరీంనగర్ డైరీ ఛైర్మన్ చలిమెడ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లాలోని హగ్రహారంలో 50,000 రూపాయలు ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డైరీ మేనేజర్ రాజు ప్రెసిడెంట్ చింతల ప్రశాంత్ సూపర్వైజర్ బోట్ల ప్రవీణ్ కార్యదర్శి గుంటి కనకరాజు కూడా పాల్గొన్నారు. ఈ ఆర్థిక సహాయం కుటుంబానికి కొంత ఉపశమనం కల్పిస్తుందని డైరీ సభ్యులు పేర్కొన్నారు.